# <u>ఎస్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమీషనర్ కార్యాలయము, విజయవాడ.</u>

పత్రికా ప్రకటన. తేదీ.18-07-2024.

## <u>మత్తుమందు ఇచ్చి బంగారు చైనును దోచుకెళ్ళిన కేసులో నిందితునికి జైలు శిక్ష మరియు జరిమానా విధించిన న్యాయస్థానం వారు.</u>

ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధి లోని కృష్ణ లంక పోలీస్ స్టేషన్లో నమోదైన క్రైం.నెంబర్ 58/2022 సెక్షన్ 328,379 IPC కేసులో నిందితుడైన తెలంగాణా రాష్ట్రం, బద్రాద్రి జిల్లా, కొత్తగూడెం కు చెందిన సమయ మంతుల వెంకటేశ్వర రావు (37 సం.), అను అతనిపై నేరం ఋజువైనందున ది.18.07.2024 వ తేదీన గౌరవనీయులైన 13వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జ్ శ్రీ డి.శేషయ్య నిందితునికి మూడు సంవత్సరాలు జైలు శిక్షా మరియు 1,000/- రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేస్ కు సంబంధించి గుడివాడకు చెందిన వృద్ధురాలు తన కుమారుడి ఇంటికి వెళ్ళడానికి ది.02.02.2022 తేదిన గుడివాడ నుండి కృష్ణ లంక పోలీస్ స్టేషన్ పరిదిలోని పండిట్ నెహ్రూ బస్టాండ్ కు వచ్చినట్లు, బస్ స్టాండ్ నందు బ్యాగ్లతో దిగుతున్న సమయంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి వచ్చి బ్యాగ్లను మోయడానికి సాయం చేసినట్లు, అదేవిధంగా ఎక్కడికి వెళుతున్నారు అని అడుగగా కోదాడ వెళుతున్నట్లు చెప్పినట్లు, అతను కూడా కోదాడ వరకు వెళుతున్నాను రండి వెళ్దాం అని చెప్పి బస్ స్టాండ్ లో కోదాడ బస్సు ఎక్కినట్లు తరువాత టికెట్ కూడా తీసుకు వచ్చినట్లు, అనంతరం జ్యూస్ ని తీసుకువచ్చి తాగమని ఇచ్చినట్లు, కొద్దిసేపటికే ఆమె మైకంతో స్పృహ కోల్పోయినట్లు, డ్రైవర్ వచ్చి నిద్ర లేపి ఎక్కడకు వెళ్ళాలి అని అడుగగా కోదాడ అని చెప్పినట్లు మీరు కోదాడ దాటి సూర్యాపేట వచ్చేసారు అని చెప్పగా వెంటనే తన వద్ద ఉండవలసిన పర్సు, మెడలోని బంగారపు చైనులను చూసుకొనగా లేకపోవడంతో ఆ డ్రైవర్ ద్వార తన కుమారుడికి ఫోన్ చేసి రప్పించుకున్నట్లు, ఆ తరువాత ది.07.02.2022 తేదిన తన కుమారునితో కలిసి కృష్ణ లంక

పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయగా ఫిర్యాధి ఇచ్చిన రిపోర్ట్ పై కృష్ణ లంక పోలీస్ వారు క్రైం.నెంబర్ 58/2022 సెక్షన్ 328,379 IPC కేసుగా నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినారు.

దర్యాప్తులో బాగంగా సదరు సంఘటనపై దర్యాప్తు చేసి ది.10.02.2022 తేదిన నిందితుడైన తెలంగాణా రాష్ట్రం, బద్రాద్రి జిల్లా, కొత్తగూడెం కు చెందిన సమయ మంతుల వెంకటేశ్వర రావు (37 సం.) ను అప్పటి కృష్ణ లంక సబ్ ఇన్స్పెక్టర్ కృష్ణ బాబు అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపెట్టడం జరిగింది. తదుపరి దర్యాప్తును పూర్తి చేసి చార్జ్ షీట్ వేయడం జరిగింది.

విచారణ అనంతరం పైన తెలిపిన కేసులో నిందితుడైన తెలంగాణా రాష్ట్రం, బద్రాద్రి జిల్లా, కొత్తగూడెం కు చెందిన సమయ మంతుల వెంకటేశ్వర రావు (37 సం.), అను అతనిపై నేరం ఋజువైనందున ది.18.07.2024 వ తేదీన గౌరవనీయులైన 13వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జ్ శ్రీ డి.శేషయ్య నిందితునికి మూడు సంవత్సరాలు జైలు శిక్షా మరియు 1,000/- రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వై. పుల్లారెడ్డి గారు, సి.యమ్.ఎస్. ఇన్స్పెక్టర్, కృష్ణ లంక ఇన్స్పెక్టర్ మరియు సి.యమ్.ఎస్. సిబ్బంది పర్యవేక్షణలో 11 మంది సాక్షులను విచారించడం జరిగింది.